

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 20-02-2025 | సంపుటి - 21 | సంచిక - 302 | రూ : 4 | పేజీలు: 8




## 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్

- మార్చి 31 వరకు గడువు
- అక్రమ లే అవుట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు అనుమతి
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే ఫీజు చెల్లించవచ్చు
- మంత్రులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ : లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25% రాయితీ ఇవ్వనుంది. పైగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఈ రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తిస్తుంది. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారిలతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. అనుమతి లేని లే అవుట్లలోని ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై గతంలో ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో వాటిని కొనుగోలు చేసినవారికి నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకుండా పోయింది. వీరందరికీ ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ... ప్లాట్లకు ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశమిచ్చింది. వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పెండింగులో ఉన్నవారితోపాటు.. లే అవుట్లలో విక్రయం కాకుండా పెద్దసంఖ్యలో మిగిలిన ప్లాట్లకు కూడా క్రమబద్ధీకరణ పథకం అమలయ్యేలా వెసులుబాటు కల్పించింది. ఉదాహరణకు లే అవుట్‌లో 10% ప్లాట్లు రిజిస్టర్ అయి.. మిగిలిన 90% ప్లాట్లు రిజిస్టరు కాకుంటే ఎల్ఆర్ఎస్ కింద వాటి క్రమబద్ధీకరణతోపాటు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తారు. ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసి, విక్రయ దస్తావేజు కలిగిన వారంతా మార్చి 31లోగా స్పందిస్తే రుసుంలో రాయితీ లభిస్తుంది. ''పేదలు నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి'' అని మంత్రులు సూచించారు. ఎల్ఆర్ఎస్ అమల్లో పలు వెసులుబాట్లు

తరువాయి 2లో

## బీటెక్ కన్వీనర్ సీట్లన్నీ తెలంగాణ విద్యార్థులకే?

- ఈసారి 15 శాతం నాన్‌లోకల్ కోటా ఎత్తివేత
- సర్కారుకు ఉన్నతస్థాయి కమిటీ సిఫారసు
- నేడు ఎప్‌సెట్ నోటిఫికేషన్.. 25 నుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం(202526) కన్వీనర్ కోటా బీటెక్ సీట్లన్నీ రాష్ట్ర విద్యార్థులకే దక్కనున్నాయా? ఇప్పటివరకు కొనసాగిన 15 శాతం అన్ రిజర్వుడ్(నాన్ లోకల్) కోటా రద్దు కానుందా? అంటే అవుననే అంటున్నాయి విద్యాశాఖ వర్గాలు. ఇప్పటివరకు ఇంజినీరింగ్ సీట్లను 70 శాతం కన్వీనర్ కోటా.. 30 శాతం బి కేటగిరీ(యాజమాన్యం) కింద భర్తీ చేస్తున్నారు. కన్వీనర్ కోటాలోని సీట్లలో 85 శాతం తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులకే కేటాయించేవారు. మిగిలిన 15 శాతం సీట్లకు తెలంగాణతోపాటు ఏపీ విద్యార్థులు కూడా పోటీపడే అవకాశం ఉండేది. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయినందున స్థానికత, స్థానికేతర కోటా తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం గత ఏడాది డిసెంబరులో

తరువాయి 2లో



## ప్రజలకు నచ్చి రాలేదు.. అధికారం అచ్చి రాలేదు..

- కాంగ్రెస్‌పై భారాస అధినేత కేసీఆర్ ధ్వజం
- ఈ ప్రభుత్వ గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు
- ఫిరాయింపు ఎమ్మెల్యేల స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం
- పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ పోరాడుదాం
- వంద శాతం మళ్లీ అధికారం మనదే
- ఏప్రిల్ 27న భారీ బహిరంగసభ
- భారాస విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్

2లో





2లో

## హైదరాబాద్‌లో ప్రపంచ సుందరి పోటీలు

- ప్రారంభ, ముగింపు వేడుకలు ఇక్కడే...
- ఇతర ఈవెంట్లకు రామప్ప, యాదాద్రి, లక్నవరం, అనంతగిరి ప్రాంతాల పరిశీలన

## ఇకపై సెమిస్టర్ వారీగా రీయింబర్స్‌మెంట్ నగదు

- పరిశోధనలు, ఆవిష్కరణలపై యువత దృష్టి పెట్టాలి
- సంస్కరణల కోసం చంద్రబాబుతో నిత్యం పోరాడుతున్నా
- పద్మావతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులతో భేటీలో మంత్రి వెల్లడి

2లో





## కుంభమేళాను అగౌరవపరిస్తే సహించం

- తాగడానికి వీలైనంత స్వచ్ఛంగా నదీజలాలు: యోగి

లఖ్‌నవూ: మహాకుంభమేళాను అగౌరవపరిచేందుకు ఎవరు ప్రయత్నించినా సహించేది లేదని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టంచేశారు. ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణీ సంగమం వద్ద నీరు.. భక్తుల స్నానాలకు యోగ్యంగా లేనంత బాక్టీరియాతో నిండిపోయిందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నివేదించినట్లు వచ్చిన వార్తలపై ఆయన

తరువాయి 2లో

## దిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా

- కొత్త ఒరవడిని కొనసాగిస్తున్న భాజపా
- తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేకి అవకాశం
- పర్వేష్ వర్మకు దక్కని పదవి
- నేడు ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం
- ప్రధాని, ఎన్డీయే నేతల హాజరు

దిల్లీ: భాజపా తన కొత్త ఒరవడిని కొనసాగిస్తూ దిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను అనూహ్యంగా ఎంపిక చేసింది. 26 ఏళ్ల తర్వాత అక్కడ అధికారం సాధించిన ఆ పార్టీ.. బుధవారం రాత్రి తీసుకున్న నిర్ణయంతో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన అభ్యర్థికే అవకాశం దక్కింది. భాజపా పాలిస్తున్న 14 రాష్ట్రాల్లో ఎక్కడా మహిళా ముఖ్యమంత్రి లేకపోవడంతో పార్టీ అధిష్ఠానం రేఖాగుప్తా వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. శాలీమార్ బాగ్



## మిరప రైతులకు సాయం చేయండి

- ధరల వ్యత్యాసం కింద 75% పంటకు మద్దతు అవసరం
- రాష్ట్ర ఆర్థిక స్థితి దృష్ట్యా 100% కేంద్రమే భరించాలి
- కేంద్ర వ్యవసాయశాఖ మంత్రికి చంద్రబాబు లేఖ

అమరావతి: మార్కెట్ జోక్యం పథకం (ఎంఐఎస్) కింద రాష్ట్రంలో మిరప రైతులకు సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. మొత్తం మిరప ఉత్పత్తిలో 75 శాతానికి మార్కెట్ ధర, ఉత్పత్తి వ్యయం మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అందించాలని, రాష్ట్ర

తరువాయి 2లో



## ఘనంగా శివాజీ జయంతి వేడుక



జిన్నారం, ప్రజాస్ఫూర్తి 19: జిన్నారం లో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిన్నారం మండల హిందూ జాగరణ సమితి, శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. జిన్నారం పెద్దమ్మ గూడ లో వున్న శివాజీ విగ్రహానికి కొబ్బరికాయ కొట్టి పూలమాల వేశారు. అనంతరం హిందూ జాగరణ సమితి అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ శివాజీ దేశాన్ని హిందూ సామ్రాజ్య ఏర్పాటుకు కృషి చేశారన్నారు. మొఘల్ రాజులపై సింహంలా గర్జించిన వ్యక్తి శివాజీ అని అన్నారు. రాబోవు రోజుల్లో అఖండ హిందూ రాష్ట్ర ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వం శివాజీ జయంతిని గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని డిమాడ్ చేశారు. శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు , బిజెపి నాయకుడు ప్రతాప్ రెడ్డి మాట్లాడారు కార్యక్రమంలో హిందూ సంఘ నాయకులు శ్రీనివాస్ యాదవ్,బ్రాగ్మెందర్, శ్రీనివాస్, మంద రమేష్, పుట్టి భాస్కర్, చాకలి శ్రీనివాస్, విష్ణుమూర్తి చారి, సత్యనారాయణ యాదవ్, రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతుంది

* **కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్ విభాగం నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన బ్రిలియంట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ స్టూడెంట్ "చిన్నారి తేజశ్రీ , ఖుషీ శర్మ" లు ఇటీవల బిర్లా ప్లానిటోరియం నందు కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025" అవార్డుతో ఘనంగా సత్కరించారు. బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో "ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025" అవార్డు గ్రహీత చిన్నారి తేజశ్రీ, ఖుషీ శర్మలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉత్తమ ప్రతిభతో మరిన్ని అవార్డులు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరును తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, కుత్బుల్లాపూర్ కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ప్రెసిడెంట్ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మెంబర్, సి2 తెలంగాణ జర్నలిస్ట్ దుర్గారావు, టి యుడబ్ల్యూజే, ఐజేయు ప్రెస్ క్లబ్ మెంబర్, విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికి పాటుపడాలి

* **కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికి పాటుపడాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ షిర్డీ హిల్స్ కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు బండ మహేందర్, కోశాధికారి కె.వినోద్ యాదవ్ లు బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు, కాలనీవాసులకు నిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధికి వారధులుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామీ దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బస్తీ వాసులు నగేష్ , పోచయ్య , స్వామీ దాస్, గోపాల్ ,విజయ్ , విష్ణు ,అనిల్, రాజు, బాబు నాయక్ , వీరారెడ్డి , లక్ష్మా రెడ్డి, సుందర్, కిషోర్, సాయి, జీవన్, నరేందర్ బండ, భాస్కర్, పవన్ , రామకృష్ణ పాల్గొన్నారు.



# పాలమూరు బిడ్డలకు అండగా ఉంటా

* **ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**
* **జీహెచ్ఎంసీ ఎన్నికలలో కార్పొరేటర్ టికెట్ పాలమూరు వాసులకు ఇప్పిస్తా..**
* **తల్లి తండ్రులు పిల్లలకు మంచి విద్యను అందించేందుకు పాటు పడాలి: మంత్రి జూపల్లి**






(ప్రజాస్ఫూర్తి, కూకట్ పల్లి) : హైదరాబాద్ నగరానికి వలస వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్పల్లి ఎల్లమ్మబండ జన్మభూమికాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావును బోనాలు, బతుకమ్మ, కోలాటంలతో స్వాగతం పలికారు. భారి క్రేన్తో మంత్రి గజ మాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబాయి, పుణే నగరాలలేనే కాకుండా దేశ విదేశాలలో అనేక ఆకాశ హర్మాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనని అన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలి పని చేసుకునే జీవించే నిస్వార్ధ జీవులు పాలమూరు వాసులని అన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలను, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇటు వంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంఘం సభ్యులకు, పాలమూరు వాసులకు అండగా ఉంటానని అన్నారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘంకు తన ద్వారా 5 లక్షల రూపాయలు నిధిని సమకూరుస్తానని అన్నారు. అదే విధంగా ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులుగా పాలమూరు వాసులతో పాటు వేరే ప్రాంతాలకు చెందిన వారు కష్టం చేసుకుంటు నగరంలో జీవనం కొనసాగిస్తున్నారు. వారికి భవన నిర్మాణ కార్మికుల కార్డులను అందజేసి ప్రభుత్వం ద్వారా అందాల్సిన అన్ని సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సంఘం సభ్యులకు సూచించారు. అదే విధంగా పిల్లల తల్లి తండ్రులు తమ పిల్లలకు మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నిష్ణాతులైన, అపార అనుభవం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో విద్యా బోధన అందించేలా కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో వేలాది సంఖ్యలో పాలమూరు వాసులు నివాసం ఉంటున్నారని, రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలలో పాలమూరు వాసులకు టికెట్ కెటాయించాలని స్థానికులు కోరడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడితో మాట్లడి తప్పకుండా పాలమూరు వాసులకు టికెట్ కెటాయించేలా చూస్తానని హామి ఇచ్చారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు ప్రస్తుతం అందిస్తున్న తమ సేవలు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడానికి మరింత విస్తరించి ప్రతి ఒక్క నిరుద్యోగికి బాసటగా ఉండాలని, ప్రతి విద్యార్థికి తోడుగా ఉండాలని కోరారు. అనంతరం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం వ్యవస్థాపక సభ్యులు ఎం.ఏ. కరీమ్ మాట్లాడుతూ ఇప్పటికే పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకుడి కోసం పాలమూరు టీ స్టాల్ను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా సంఘం కార్యాలయంలో త్వరలో గ్రంథాలయం, స్టడి రూంలను ఏర్పాటు చేసేందుకు సిద్ధం అవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు ఎం ఏ కరీం, శ్రీధర్ పంతులు, గోపాస్ రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, దాసరి కుర్మయ్య, కందూరి రాములు, లోకేష్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గోపాల్, సాయి, వెంకటేష్, యాదగిరి, శ్రీకాంత్, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

## మొగలులపై వీర పరాక్రమాన్ని చాటిన గొప్ప పరాక్రమవంతుడు చత్రపతి శివాజీ మహారాజ్

* **బిఆర్ఎస్ పార్టీ విప్ ,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**





కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఇతర మతాల పట్ల లౌకిక తత్వాన్ని చాటుతూ మొగలులపై వీర పరాక్రమాన్ని చాటిన గొప్ప పరాక్రమవంతుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని బిఆర్ఎస్ పార్టీ విప్ ,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. మరాఠా యోధుడు చత్రపతి శివాజీ 395వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన చత్రపతి శివాజీ 395వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

* **జయదర్శిని ఎన్ క్లేవ్ నందు**

కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయదర్శిని ఎంక్లేవ్ నందు నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్ రావు, ఉపాధ్యక్షులు ఏ. ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి మహేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి చిన్నారెడ్డి, కోశాధికారి కృష్ణ కిషోర్, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

* **పోచమ్మ గడ్డ వద్ద...**

పోచమ్మ గడ్డ వద్ద నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సువర్ణ కృష్ణసాగర్, జంధా మంజుల కుమార్, నాయకులు లక్ష్మణ్ గౌడ్, సన్న రాజు, శివాజీ సేన సభ్యులు విష్ణు, శివ, గోపి మైలర్, సాంబ, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**జీడిమెట్ల డివిజన్ లో....**

జీడిమెట్ల డివిజన్ హెచ్ఏఎల్ ఏరోనాటికల్ కాలనీ శివాజీ సర్కిల్ వద్ద "మరాఠా యోధుడు చత్రపతి శివాజీ 359వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంటా సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, యేసు, గుమ్మడి మధుసూదన్ రాజు, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : ధైర్యసాహసాలకు మారు పేరు ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు హిందుధర్మం కాపాడిన దురంధరుడు,పరాయిలకు సింహస్వప్నం అయిన చత్రపతి శివాజీ మహారాజ్ గారి 395'వ జయంతి ఉత్సవాలను మియాపూర్ లో ఘనంగా నిర్వహించారు. మియాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీకి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం మొఘలులను, ఎంతో మంది కరుడుగట్టిన రాజుల్ని సైతం ఎదిరించి మట్టికరిపించిన యోధుడు. దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించాలని సందేశాన్నిచ్చిన దేశభక్తుడు. అలాంటి గొప్ప యోధుడి అడుగు జాడల్లో మనం అంతా నడవాలని కిరణ్ యాదవ్ తెలిపారు. మరోవైపు ప్రియతమ నాయకుడు బిఆర్ఎస్ కూకట్పల్లి శాసనసభ్యులు శేర్లింగంపల్లి ఇన్చార్జి మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్కూలు విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కలిదిండి రోజా గోప్రారాజు శ్రీనివాస రావు,రాజేష్, మెడిప్లస్ శ్రీను, శ్రీశైలం, చిన్న ,జాంగిర్ బిఆర్ఎస్ శేర్లిలింగంపల్లి నాయకులు రాజు వడ్డే రాజ్ , రాజు యాములవలస ముజీబ్ ,రోహిత్, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# మహ శివరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కొలను శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఈ నెల 26న మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లో గల శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం , నల్ల పోచమ్మ దేవస్థానంలో నిర్వహించే మహ శివరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని బుధవారం కమిటీ సభ్యులు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాస్ రావు, కోశాధికారి రమణ, నాగరాజు, లక్ష్మణ్, వెంకటేశ్వర రెడ్డి, ధనలక్ష్మి , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

* **టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి**



యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం పరిశోధన జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ..హైదరాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా బహుజన చక్రవర్తి హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని బుధవారం హైదరాబాదులోని శివాజీ నగర్ లో నెలకొని ఉన్న చరిత్రత్మకమైన శివాజీ విగ్రహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శివాజీ మహారాజ్ కు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి మాట్లాడుతూ ఆనాటి మొగలాయి సామ్రాజ్యాన్ని ఎదిరించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించడంలో కీలక భూమిక పోషించిన హిందూ హృదయ సామ్రాట్ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు శివాజీ లోని ధైర్యసాహసాలను పరిపాలన దక్షతను హిందూ ధర్మ రక్షణ మొదలగు లక్షణాలను యువత అలవర్చుకొని భారతదేశానికి భవిష్యత్ తరాలుగా ఎదగాలని అందరికీ హిందూ సంఘాలకు హిందూ బంధువులందరికీ మేము న్యాయపరమైనటువంటి సలాం అందించడానికి ముందు ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముషం చంద్రశేఖర్, శ్రీరామ్ బంగారు సురేష్, చత్రపతి శివాజీ మహారాజ్ యువసేన అనేకమంది హిందూ బంధువులు పాల్గొన్నారు

# కుషాయిగూడలో గోవింద్ నాయక్ సంతాపసభ నివాళ్లు అర్పించిన నాయకులు




ప్రజాస్ఫూర్తి, కాప్రా : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ప్లాస్టిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీ(సిపెట్) ఉద్యోగి ఏ ఎస్ రావు నగర్ భవానినగర్ కాలనీవాసి గోవింద్ నాయక్ లేనిలోటు తీర్చలేనిదని గోవింద్ మిత్రమండలి సభ్యులు అన్నారు. గత నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో గోవింద్ నాయక్ మృతి చెందాడు. బుదవారం కాప్రా సర్కిల్ కుషాయిగూడ అన్నపూర్ణ ఎస్టేట్ లో గోవింద్ మిత్రమండలి అధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిదులుగా మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనిరెడ్డి, బిఅర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి లు పాల్గొని గోవింద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు కున్నారు. సిపెట్ ఉద్యోగిగా గోవింద్ నిభద్ధతతో పని చేస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అన్నపూర్ణ ఎస్టేట్ రాంమోహన్ రావు వాసిరెడ్డిశివప్రసాద్, కొత్తపల్లి రాంబాబు, బదార్ల సాంబశివరావు, ఉప్పలపాటి రఘు, శ్రీనివాసరావు (శేషు), సిహెచ్ నాగభూషణం(భోస్), ఎస్ఆర్ శ్రీనివాస్, సిపెట్ సంస్థ ఉద్యోగులు, భవానినగర్ కాలనీవాసులు తదితరులు నివాళ్లు అర్పించారు.

# విజయాస్ జేబి ఇన్ ఫ్రా వెంచర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవాలు

- **తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**
- **విజయాస్ జేబీ ఇన్ ఫ్రా ఎండి విజయ్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: విజయాస్ జేబీ ఇన్ ఫ్రా వెంచర్ పై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని విజయాస్ జేబీ ఇన్ఫ్రా ఎండి విజయ్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం తుఫ్రాన్ పేట పరిధిలోని విజయాస్ జేబి ఇన్ఫ్రా వెంచర్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయాస్ జేబీ ఇన్ఫ్రా ఎండి విజయ్ రెడ్డి మాట్లాడుతూ చిన్న స్థాయి నుంచి పెద్ద వెంచర్లను చేసే స్థాయికి ఎదిగిన మమ్మల్ని కావాలనే కొందరు వ్యక్తులు మా వెంచర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఎదుగుదలను ఓర్వలేకనే అసత్య ప్రచారం చేస్తూ, బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మా వెంచర్ కు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు సరిగ్గానే ఉన్నాయని, నిబంధనలకు మేరకు అన్ని రకాల అనుమతులు తీసుకున్నామన్నారు. 1996లో 100ఎకరాల్లో ఈ వెంచర్ ను ఏర్పాటు చేశారని, అందుకు సంబంధించిన అనుమతులు అప్పుడు తీసుకున్నారన్నారు. 2016లో రేరా వచ్చిందని, ఇటీవల వెంచర్ ను ఆనుకొని ఉన్న 114ఎకరాల భూమిని కొనుగోలు చేశామన్నారు. అందుకు సంబంధించి హెచ్ఎండిఏ అనుమతులు ప్రస్తుతం తీసుకుంటున్నామన్నారు. గతంలో చేసిన వెంచర్లో అన్ని సదుపాయాలు కల్పించి ప్లాట్లను కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసేందుకు మా వెంచర్ పై తప్పుడు ప్రచారాన్ని ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట మా వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసేందుకు చెక్కులు ఇచ్చి, అందులో డబ్బులు లేవని ఫోన్ చేయగా, తిరిగి మీరే మాకు రూ.60లక్షలు ఇవ్వాలని బెదిరింపులకు గురి చేశారని తెలిపారు. ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించడంతోనే, మా వెంచర్ పై అసత్య ప్రచారానికి పూనుకున్నారన్నారు. అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. కేసు నమోదు చేయిస్తామన్నారు.

# ఛత్రపతి శివాజీ ఇచ్చిన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయం

* **కూకట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి గోవర్ధన్ రెడ్డి**




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఛత్రపతి శివాజీ ఇచ్చిన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమని కూకట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నటరాజ్, ప్రధాన కార్యదర్శి తాండ రమేష్ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా , మహిళా న్యాయవాద ప్రతినిధి సదాలక్ష్మి, సీనియర్ , జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# దండు మల్కాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- **ఇద్దరు మృతి, మరో నలుగురికి తీవ్ర గాయాలు**







చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు డివైడర్ ఢీ కొట్టి అదుపుతప్పి పక్క రోడ్డులో హైదరాబాద్ నుండి సూర్యాపేటకు వెళ్తున్న కారును ఢీకొట్టడంతో ఆ కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మరణించగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారని, ఢీకొట్టిన కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు కూడా గాయపడినట్లుగా చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ తెలిపారు. మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుంచి సూర్యాపేటకు కారులో ముగ్గురు కుటుంబ సభ్యులు వెళుతుండగా, హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు డివైడర్ను ఢీ కొట్టి అదుపుతప్పి వీరి కారును ముందు నుంచి బలంగా ఢీకొట్టడంతో కారు నడుపుతున్న సాయికుమార్(33), వీరాన్ష్ (5నెలలు) మరణించగా మరో మహిళ తీవ్రంగా గాయపడింది. హైదరాబాద్ వైపు వెళ్తున్న ఢీ కొట్టిన కారులో ఉన్న ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఎల్బీనగర్ లోని కామినేని ఆసుపత్రికి తరలించి రెండు మృతదేహాలను చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మధ కుమార్ తెలిపారు.



# రాజాపేటలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజపేట మండల కేంద్రం లో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ 395వ, జయంతి సందర్భంగా రాజపేట చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలతో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల రాజు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ప్రముఖ న్యాయవాది పెంట రమేష్, అంకతి భాస్కర్, ఐరేని పరుశురాములు, సంఘం వేణు, ఆడేపు గణేష్, సిద్ధులు, ఉల్లి రమేష్, సోమసాని శేఖర్, దిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.రాజపేట ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద హిందూ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతిక శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించగా కార్యక్రమంలో బిజేపి మండలపార్టీ అధ్యక్షుడు మేకల రమేష్, రాజపేట మండలసామాజికవేత్త నాయకులు గౌటె లక్ష్మణ్, బిజేపీ నాయకులు బూర్గు శేఖర్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, అంకతి భాస్కర్, ఎర్రగోకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి, పారుపల్లి మాజీ సర్పంచి గౌర బక్కయ్య, మహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# బండారి పద్మ కు ఘన నివాళి



ప్రజాస్ఫూర్తి, కాప్రా : చీర్యాల లోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సుధీర్ రెడ్డి, డా. సంజయ్ పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి .మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రావుల శ్రీధర్ రెడ్డి, నందికంటి శ్రీధర్ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఈనాడు ఎడిటర్ డి ఎన్ ప్రసాద్ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- **చౌటుప్పల్ లో ర్యాలీ**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆర్ఎస్ఎస్, చౌటుప్పల్ యువత ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రచార విభాగ్ కాసం సత్యనారాయణ హాజరయ్యారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీ ప్రారంభించారు. యువత పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య, నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, ఆలే చిరంజీవి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పక్కీరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా బుధవారం వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ కట్ట మైసమ్మ దేవాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కులకోసం పోరాడాలి

* **కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: (లక్ష్మీదేవిపల్లి) అనాధలు, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితానికి భరోసా కల్పించిన లంబాడా గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవిఅని ఆయన అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన వేడుకలకు కూనంనేని ముఖ్య అతిధిగా హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించేవారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహశీల్దార్లు పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ, వివేక్, ఎంపీడీవోలు విజయభాస్కర్ రెడ్డి, సుభాషిని, భారతి, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తావూరియ కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, గోవిందు, దసురు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

* **ఎస్పీ రోహిత్ రాజు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం , నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి,వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.



**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మహా కుంభమేళా లో బుధవారం గంగా యమున సరస్వతీ సంగమం ఘాట్ లో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుణ్య స్నానం ఆచరించారు.**

**కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) :**

## శివ స్వాములకు అన్నప్రసాదం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని శివాలయంలోని శివ దీక్ష స్వాములకు చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్ గౌడ్ ఇందుమతి దంపతులు స్వాములకు సోమవారం అన్నప్రసాదం నిర్వహించారు. అనంతరం భిక్ష స్వీకరించిన స్వాములు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఆది మూలం శంకర్ గురు స్వామి, బండి స్వామి, ముప్పిడి కృష్ణ, కుక్కల నర్సింహా, దేశగోని వెంకన్న, సదానందం, కొయ్యడ ఆకాష్ కృష్ణ, సుర్వి నర్సింహా ప్రశాంత్, ఉపేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతారాజు అచ్చయ్య, రావుల స్వామి, శామకూర యాదయ్య, బత్తుల లింగస్వామి,

# బడ్జెట్ పై కేంద్రం పునరాలోచించాలి

* **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కేంద్రప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పేదలకు మేలుచేసే బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్ శక్తులకు, సంపన్నవర్గాల మేలు చేసే బడ్జెట్ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రవేశపెట్టాలని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో కార్యాలయాల నుంచి ప్రదర్శనగా బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన బడ్జెట్ ను కేంద్రం ప్రవేశపెట్టిందని, విద్య, వైద్యరంగాలని నిర్వీర్యం చేసేవిందంగా బడ్జెట్ ఉందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను, పేద వర్గాలను కేంద్రం విస్మరించిందని ఈ బడ్జెట్ను మార్చాలన్నదే వామపక్షాల ప్రధాన డిమాండ్ అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పెదాలపై పన్నుల భారం మోపుతున్నారని, కేంద్రంకు వస్తున్న రాబడిలో 97 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది కేవలం మోడీ శాతం మాత్రమేనన్నారు. దేశంలో ఉన్న 200 మంది శత కోటీశ్వరులపై నాలుగు శాతం సంపాదపన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని, భీమా రంగంలో ఎఫ్డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రవేటీకరణకు స్వస్తి చెప్పాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని, ఉపాధి హామీ పథకాన్ని యాభై శాతం నిధులు, రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని, కార్మికులు, పేదలు, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే వామపక్షాల ఉద్యమాలు ఉదృతిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరావు, న్యూ డెమోక్రసీ (చంద్రన్న) జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్ ధర్నానుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, లిక్కి బాలరాజు, కె బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, వీరన్న, కందుకూరి, నందిపాటి రమేష్, అభిమన్యు, నాగకృష్ణ, లక్ష్మి, జె సీతారామయ్య, ఉమ, అలీముద్దీన్, ఏం రాజశేఖర్, నక్కా లావణ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయాస్ జేబి ఇన్ ఫ్రా వెంచర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవాలు

- **తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**
- **విజయాస్ జేబీ ఇన్ ఫ్రా ఎండి విజయ్ రెడ్డి**




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: విజయాస్ జేబీ ఇన్ ఫ్రా వెంచర్ పై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని విజయాస్ జేబీ ఇన్ఫ్రా ఎండి విజయ్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం తుఫ్రాన్ పేట పరిధిలోని విజయాస్ జేబి ఇన్ఫ్రా వెంచర్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయాస్ జేబీ ఇన్ఫ్రా ఎండి విజయ్ రెడ్డి మాట్లాడుతూ చిన్న స్థాయి నుంచి పెద్ద వెంచర్లను చేసే స్థాయికి ఎదిగిన మమ్మల్ని కావాలనే కొందరు వ్యక్తులు మా వెంచర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఎదుగుదలను ఓర్వలేకనే అసత్య ప్రచారం చేస్తూ, బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మా వెంచర్ కు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు సరిగ్గానే ఉన్నాయని, నిబంధనలకు మేరకు అన్ని రకాల అనుమతులు తీసుకున్నామన్నారు. 1991లో 108ఎకరాల్లో ఈ వెంచర్ ను ఏర్పాటు చేశారని, అందుకు సంబంధించిన అనుమతులు అప్పుడు తీసుకున్నారన్నారు. 2016లో రేరా వచ్చిందని, ఇటీవల వెంచర్ ను ఆనుకొని ఉన్న 114ఎకరాల భూమిని కొనుగోలు చేశామన్నారు. అందుకు సంబంధించి హెచ్ఎండిఏ అనుమతులు ప్రస్తుతం తీసుకుంటున్నామన్నారు. గతంలో చేసిన వెంచర్లో అన్ని సదుపాయాలు కల్పించి ప్లాట్లను కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసేందుకు మా వెంచర్ పై తప్పుడు ప్రచారాన్ని ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట మా వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసేందుకు చెక్కులు ఇచ్చి, అందులో డబ్బులు లేవని ఫోన్ చేయగా, తిరిగి మీరే మాకు రూ.60లక్షలు ఇవ్వాలని బెదిరింపులకు గురి చేశారని తెలిపారు. ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించడంతోనే, మా వెంచర్ పై అసత్య ప్రచారానికి పూనుకున్నారన్నారు. అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. కేసు నమోదు చేయిస్తామన్నారు.

## ఆర్థిక సంవత్సర ముగింపులోగా విద్యా, గృహారుణాల లక్ష్యాలను పూర్తి చేయాలి

* **మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు, డిసిసి ఛైర్మన్ విజయేందర్ రెడ్డి**




మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : ఆర్థిక సంవత్సర ముగింపులోగా విద్యా, గృహారుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు, డిసిసి ఛైర్మన్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 202425 ఆర్థిక సంవత్సరానికి గాను మూడవ త్రైమాసిక సమావేశం నిర్వహించారు. వార్షిక ఋణ ప్రణాళిక (ఎసీపీ ) కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలు మొదలైనవాటిని సమీక్షించారు అనంతరం రాబోవు 202526 సంవత్సరానికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా ఆర్థిక సంవత్సరం ముగింపులోగా విద్యా, గృహారుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లను సూచించారు.. నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ని సిద్ధం చేస్తుందన్నారు. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక , ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుందని, దీన్ని ఆధారంగా చేసుకుని, జిల్లాలోని లీడ్ బ్యాంక్ జిల్లాలోని వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ ని సిద్ధం చేస్తుందన్నారు. దీని ప్రకారం మేడ్చల్ కు సంబంధించిన 202526 పిఎల్పిని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. పంట ఉత్పత్తి, నిర్వహణ మరియు మార్కెటింగ్ కోసం రూ.469.66 కోట్లు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్ లోన్ రూ.893.53 కోట్లు, వ్యవసాయం మౌలిక సదుపాయాలు కోసం రూ.246.31 కోట్లు, అనుబంధ కార్యకలాపాలు కోసం రూ.1383.58 కోట్లు , సూక్ష్మ చిన్న , మధ్యతరహా సంస్థలు కోసం రూ.23042.33 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగ రుణాలు రంగాలు విద్య హౌసింగ్ సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెన్యూవబుల్ ఎనర్జీ మొదలైనవి కోసం రూ.2121.73 కోట్లు సహా జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.28157.15 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసిందన్నారు. అదనపు కలెక్టర్‌తో పాటు అఖిల్ పున్నా డిడిఎం నాబార్డ్, శివ ప్రసాద్ ఎల్డిఎం, ఆర్బిఐ ఎజిఎం లక్ష్మీ శ్రావ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, బ్యాంక్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో బెడ బుడగ జంగాలు అభ్యున్నతి సాధించేందుకు కృషి చేయాలి



ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల: సంచార జాతికి చెందిన బేడ బుడగ జంగాలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని బేడ బుడగ జంగం `జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ లో బేడ బుడగ జంగం `జన సంఘం రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చినందుకు, ఎస్సీ వర్గీకరణకు గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇందుకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రూప్ 1లో సంచార, అన్ని రంగాలలో వెనుకబడిపోయిన 13 కులాలతోపాటు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్న రెండు కులాలను చేర్చడం సమంజసం కాదని అన్నారు. గ్రూప్ 1 నుంచి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మన్నె, పంబాల కులాలను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో వెనుకబడిన కులాలను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల సభలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుంచి 18కి పెంచుతామని హామీ ఇచ్చారని, వెంటనే మరో 3 శాతం రిజర్వేషన్ పెంచాలని, అదేవిధంగా 2024 సంవత్సరం కుల గణన ఆధారంగా గ్రూప్ 1 కేటగిరికి 2శాతం రిజర్వేషన్ పెంచాలని వారు కోరారు. ఇప్పటికే పరీక్షలు జరిగి ఫలితాలు రావాల్సిన గ్రూప్ 1, 2, 3, ఇతర నియామకాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఫలితాలను ప్రకటించాలని, గ్రూప్స్‌కు కేటాయించిన రోస్టర్ నెంబర్ 7లో ఇప్పటికే చాలా నోటిఫికేషన్లలో ఉద్యోగాల భర్తీ జరిగి పోయినందన, రాబోయే ఉద్యోగాల నోటిఫికేషన్‌లో రోస్టర్‌ను మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో ప్రిఫరెన్షియల్ లేదా ప్రియారిటీ విధానాన్ని తొలగించి, ఎస్సీ గ్రూప్ 1లో భర్తీ కానటువంటి పోస్టులలో బ్యాక్ లాగ్ పోస్టులుగా క్యారి ఫార్వర్డ్ చేసి తరువాత వచ్చే నోటిఫికేషన్లలో భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అబేంద్కర్ అభయ హస్తం మేనిఫెస్టోలో ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ అధికారంలోకి వచ్చిన తరువాత 37 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి చైర్మన్‌లను కూడా నియమించారని, వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి గ్రూప్ 1 కేటగిరిలో వెనుకబడ్డ కులాలైన వారికి గ్రూప్ 1 కేటగిరిలో మేజర్ కులమైన బెడ బుడుగ జంగం కులానికి చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 10వేల కోట్ల రూపాయలతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి వనరశి గిర్నీ వెంకట్ , రాష్ట్ర నాయకులు పానటి స్వామి, రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు హనుమంతు, వి.శేఖర్, రమేష్, రోహిత్, డీ ప్రశాంత్, దుర్గాప్రసాద్, ప్రణీత్, దుర్గయ్య, శేఖర్, రవి, రాజేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ హృదయ సామ్రాట్



**వీరత్వం అతని నైజం, శూరత్వం అతడి ఆయుధం. గెరిల్లా యుద్ధం చేయాలన్నా.. ప్రత్యర్థిని ఒంటిచేత్తో మట్టి కరిపించాలన్న అతనితోనే సాధ్యం.. మొఘల్ సామ్రాజ్య కోరల్లో చిక్కుకున్న మరాఠా ప్రజల్ని కాపాడడమే లక్ష్యంగా వెన్ను చూపని ధైర్యశాలి.. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు.. అద్వితీయ పోరాట శీలి... మాటల కందని మాంత్రికుడు, సైన్యాధిపతి, రాజు, అన్ని రంగాల్లో మేటి, శత్రువుల పాలిట సింహస్వప్నం ఛత్రపతి శివాజీ మహారాజ్. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే.. అక్షరాలు పరుగెత్తి ఆయన గురించి తెలుసుకోవాలని ఉబలాటపడుతాయి. ఆయన ధైర్యం, తెగువ చూసి రోమాలు నిక్కబొడుచుకుంటాయి. మనిషిలో ఉన్నధైర్యాన్ని తట్టిలేపి.. స్వతంత్రత, సార్వభౌమత్వం గురించి ప్రజల్ని చైతన్యపరిచి తాను ముందుండి తన ప్రజల బానిస సంకెళ్లను తెంచిన పోరాట యోధుడు.. యుద్ధనీతి దురంధరుడు ఛత్రపతి శివాజీ.. ఆయన జయంతి సందర్భంగా మరాఠా సామ్రాజ్యం శివాజీ పోరాటాలు.. శంబాజీ యువరాజు యుద్ధనీతి గురించి స్పెషల్.. కథనం**

ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫిబ్రవరి 19, 1630న మహారాష్ట్రలోని శివనేరి కొండ కోటలో జన్మించారు. పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్య స్థాపకుడు. ఆయన జీవితం వారసత్వం భారత చరిత్రలో చెరగని ముద్ర వేసింది. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ప్రతిఘటించిన గొప్ప ధీశాలి. స్వపరిపాలన కోసం ఆయన చేసిన కృషి తపన మాటల్లో వర్ణించలేనిది.

### జిజియా బాయీ నీతి సూత్రాలు

శివాజీ షాహాజీ భోంస్లే జిజియా బాయి దంపతులకు జన్మించాడు. తల్లి జిజియా బాయి బోధనలు బాల్య జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. జిజియాబాయి ఆయనలో మాతృభూమి పట్ల ఉండాల్సిన దేశభక్తి గురించి వివరంగా చెప్పేది . ప్రజలను పాలించడం వారి సేవలో ఎలా నిమగ్నం కావాలో నేర్పించింది. చిన్నప్పటి నుంచి శివాజీ అసాధారణమైన నాయకత్వ లక్షణాలను బలమైన న్యాయ నిరతిని నేర్చుకున్నారు.

### 16 సంవత్సరాల వయసులోనే మొదటి విజయం

16 సంవత్సరాల వయస్సులో, శివాజీ నమ్మకమైన అనుచరుల బృందాన్ని సమీకరించి, మరాఠా రాజ్యాన్ని స్థాపించడానికి తన ప్రచారాన్ని ప్రారంభించాడు. 1645 లో అతను తన మొదటి కోట అయిన టోర్నాను స్వాధీనం చేసుకున్నాడు. ఇది నాయకుడిగా తన ప్రయాణానికి నాంది పలికింది. కొన్ని సంవత్సరాలలో, అతను వ్యూహాత్మకంగా అనేక కోటలు భూభాగాలను సంపాదించాడు. గెరిల్లా యుద్ధ వ్యూహాలను ఉపయోగించాడు. అది శివాజీ ట్రేడ్‌మార్క్‌గా మారింది.

### 1674 ఛత్రపతిగా పట్టాభిషేకం

శివాజీ జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టాలలో ఒకటి జూన్ 6, 1674న రాయ్‌గఢ్ కోటలో ఛత్రపతిగా పట్టాభిషేకం. ఈ సంఘటన సార్వభౌమత్వాన్ని ప్రకటించడం మరాఠా సామ్రాజ్యాన్ని అధికారికంగా స్థాపించడం. గొప్ప వైభవంగా నిర్వహించిన పట్టాభిషేక కార్యక్రమంలో, స్వతంత్ర పాలకుడిగా ఆయన చట్టబద్ధతను నొక్కి చెప్పాయి. మొఘల్ ఆధిపత్యం నుంచి స్వయంప్రతిపత్తి కోసం మరాఠాల ఆకాంక్షలను నడిపించే దారి దీపంలా ఆయన కనిపించారు.

### బలమైన నావికాదళం

శివాజీ పరిపాలన ప్రగతిశీల విధానాలు సమర్థవంతమైన పాలనతో గుర్తించబడ్డాయి. తీర ప్రాంతాలను కాపాడటంలో నావికా ఆధిపత్యం ప్రాముఖ్యతను గుర్తించి, ఒక బలమైన నావికా దళాన్ని స్థాపించాడు. పరిపాలనా సంస్కరణలలో క్రమశిక్షణ కలిగిన సైనిక నిర్మాణాన్ని సృష్టించారు. ఆదాయ సంస్కరణలను ప్రవేశ పెట్టడం వాణిజ్యాన్ని ప్రోత్సహించారు. ప్రజలందరికీ న్యాయం జరిగేలా చూసుకున్నారు. శివాజీ 1666లో ఔరంగజేబు ఖైదు చేసిన తర్వాత ఆగ్రా నుంచి తప్పించుకోవడం ఆయన దృఢ సంకల్పానికి నిదర్శనం. శివాజీ మహారాజ్ ఏప్రిల్ 3, 1680న రాయ్‌గడ్ కోటలో మరణించాడు. అతని మరణం తర్వాత అతని వారసత్వం వారసులు మరాఠా సామ్రాజ్యం కోసం ఎన్నో పోరాటాలు చేశారు. శివాజీ మహారాజ్ జీవిత కథ ఆయన దార్శనికత, ధైర్యం నాయకత్వానికి నిదర్శనం. మరాఠా గుర్తింపుకు వలసవాద సామ్రాజ్య శక్తులకు వ్యతిరేకంగా విస్తృత భారతీయ ప్రతిఘటనకు ఆయన చేసిన కృషికి గాను ఆయన భారత చరిత్రలో గౌరవనీయమైన వ్యక్తిగా నిలిచిపోయారు.

### ఛత్రపతి శివాజీ విజయాల పరంపర

ఛత్రపతి శివాజీ మహారాజ్ 1645లో మొదటిసారిగా తన సైనిక ఉత్సాహాన్ని ప్రదర్శించాడు, యుక్తవయసులో ఉన్నప్పుడు, బీజాపూర్ పరిధిలో ఉన్న తోర్నా కోటను విజయవంతంగా తన ఆధీనంలోకి తీసుకున్నాడు. ఆయన కొండన కోటను కూడా సొంతం చేసుకున్నాడు. ఈ రెండు కోటలు బీజాపూర్‌కు చెందిన ఆదిల్ షా ఆధీనంలో ఉన్నాయి. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అదుపులో ఉంచేందుకు షాహాజీని జైలులో పెట్టాడు. తన తండ్రిని విడిపించేందుకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ కోటలను అప్పగించాడని కొన్ని కథనాలు చెబుతున్నాయి. 1664–65లో షాహాజీ ఒక ప్రమాదంలో మరణించాడు. దీని తరువాత, ఛత్రపతి శివాజీ మహారాజ్ తన దాడులను తిరిగి ప్రారంభించి తన భూభాగాలను విస్తరించాడు.

### ఆదిల్ షాను ఓడించడంతో

ఆదిల్ షా యొక్క అనుభవజ్ఞుడైన సైన్యాధిపతి అఫ్జల్ ఖాన్‌ను ఓడించినప్పుడు అతను గొప్ప పేరు సంపాదించాడు. 1659లో జరిగిన ప్రతాప్‌గఢ్ యుద్ధంలో, ఛత్రపతి శివాజీ మహారాజ్ సైన్యాలు బీజాపూర్ సుల్తానేట్ సైన్యాన్ని ఓడించాయి. ఈ విజయం నుంచి, అతను పెద్ద సంఖ్యలో ఆయుధాలు గుర్రాలను సంపాదించాడు. ఇది అతని పెరుగుతున్న మరాఠా సైన్య బలానికి బాగా తోడ్పడింది. అదే సంవత్సరం, కొల్హాపూర్‌లోని ఆదిల్‌షాహి శిబిరంతో మరో యుద్ధం జరిగింది, అక్కడ ఛత్రపతి శివాజీ మహారాజ్ అధిక సంఖ్యలో ఉన్న సైన్యం శత్రు సైన్యాన్ని ఓడించింది. ఈ యుద్ధంలో ఆయన గొప్ప సైనిక పరాక్రమాన్ని ప్రదర్శించాడు. ఈ విజయం ఔరంగజేబును భయపెట్టింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ అహ్మద్ నగర్ సమీపంలోని మొఘల్ భూభాగాన్ని జున్నార్‌పై దాడి చేశాడు.

### బీజాపూర్ సైన్యం

ఛత్రపతి శివాజీ మహారాజ్ పూణేలో షైస్తా ఖాన్ (ఔరంగజేబు మామ) పెద్ద సైన్యాన్ని బీజాపూర్ సైన్యాన్ని ఓడించాడు. 1664లో, సంపన్నమైన మొఘల్ వాణిజ్య నౌకాశ్రయమైన సూరత్‌ను ఛత్రపతి శివాజీ మహారాజ్ కొల్లగొట్టాడు. జూన్ 1665లో, ఛత్రపతి శివాజీ మహారాజ్ రాజా జైసింగ్ I ఔరంగజేబుకు ప్రాతినిధ్యం వహిస్తూ మధ్య పురందర్ ఒప్పందం కుదిరింది. మొఘలులతో యుద్ధం చేస్తే తనకు మనుషులు డబ్బు ఖర్చవుతుందని గ్రహించి ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ ఒప్పందంపై సంతకం చేశాడు. ఈ ఒప్పందం ప్రకారం, అనేక కోటలను మొఘలులకు అప్పగించారు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆగ్రాలో ఔరంగజేబును కలుస్తారని అంగీకరించారు.

### చాకచక్యంగా జైలు నుంచి తప్పించుకుని..

1666లో ఆగ్రాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ మొఘల్ చక్రవర్తిని కలవడానికి వెళ్ళినప్పుడు, ఔరంగజేబు తనను అవమానించాడని భావించి మరాఠా యోధుడు కోర్టు నుంచి బయటకు వెళ్ళాడు. అతన్ని అరెస్టు చేసి ఖైదీగా ఉంచారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అతని కుమారుడు ఆగ్రా నుండి మారువేషంలో జైలు నుండి తెలివిగా తప్పించుకున్నారు.

### కొల్హాపూర్ యుద్ధం

ఇది సహించలేని బిజాపూర్ సుల్తాన్ అరబ్, పర్షియా, ఆఫ్ఘన్ నుండి మెరికల్లాంటి 10,000 మంది కిరాయి సైనికులను శివాజీని అంతమొందించడానికి పంపగా శివాజీ తన వద్దనున్న 5,000 మరాఠా యోధులతో కలసి కొల్హాపూర్ వద్ద ఎదుర్కొన్నాడు. 'హర హర మహాదేవ ' అంటూ శివాజీ యుద్ధరంగంలో విజృభించి శతృవులను ఊచకోత కోశాడు. ఈ విజయంతో కేవలం సుల్తానులే కాక మొఘల్ చక్రవర్తి అయిన ఔరంగజేబుకు సైతం శివాజీ అంటే భయం పుట్టింది. శివాజీ నుండి ఎప్పటికయినా తనకు ముప్పు తప్పదని ఔరంగజేబు భావించి సన్నాహాలు మొదలు పెట్టాడు.తన మేన మామ షాయిస్త ఖాన్ ను శివాజీ పై యుద్ధానికి పంపాడు.

### ఛత్రపతిగా బిరుదు..

1670 వరకు మరాఠాలు మొఘలుల మధ్య శాంతి నెలకొంది. ఆ తరువాత, మొఘలులు శంభాజీకి ఇచ్చిన బేరార్ జాగీర్‌ను అతని నుంచి తిరిగి తీసుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా ఛత్రపతి శివాజీ మహారాజ్ నాలుగు నెలల స్వల్ప వ్యవధిలో మొఘలుల నుండి అనేక భూభాగాలపై దాడి చేసి తిరిగి స్వాధీనం చేసుకున్నారు. 1670 అక్టోబర్‌లో, మొఘలులకు మద్దతు ఇచ్చినందుకు బొంబాయిలోని ఆంగ్ల దళాలను కూడా అతను వేధించాడు. తన సైనిక వ్యూహాల ద్వారా, ఛత్రపతి శివాజీ మహారాజ్ దక్కన్ పశ్చిమ భారతదేశంలోని అధిక భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నాడు. జూన్ 6, 1674న రాయ్‌గఢ్‌లో మరాఠాల రాజుగా పట్టాభిషేకం చేయబడ్డాడు. ఆయన ఛత్రపతి, శకకర్త, క్షత్రియ కులవంతులు హైందవ ధర్మోద్ధారక్ అనే బిరుదులను స్వీకరించాడు.

### కాలక్రమేణా భారత్ లో ఆధిపత్య శక్తిగా..

ఛత్రపతి శివాజీ మహారాజ్ స్థాపించిన మరాఠా రాజ్యం భారత ఉపఖండంలో దాదాపు 4.1% ఉండేది, కానీ కాలక్రమేణా అది పెద్దదిగా పెరిగి 18 వ శతాబ్దం ప్రారంభంలో భారతదేశంలో ఆధిపత్య శక్తిగా మారింది . ఛత్రపతి శివాజీ మహారాజ్ అనారోగ్యానికి గురై 1680 ఏప్రిల్ 3న రాయ్‌గఢ్‌లో మరణించాడు.

ఆధునిక భారతీయ చరిత్రలో గణనీయమైన పాత్ర పోషించిన గొప్ప సామ్రాజ్యానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ పునాదులు వేశారు. ఆయన కొంకణ్ తీరం వెంబడి బలమైన సైన్యాన్ని నావికాదళాన్ని స్థాపించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధంలో కూడా నిష్ణాతుడిగా పరిగణించబడ్డాడు.ఛత్రపతి శివాజీ మహారాజ్ నేడు భారతదేశంలో, ముఖ్యంగా మహారాష్ట్ర రాష్ట్రంలో జాతీయ హీరోగా పరిగణించబడుతున్నారు.

### కోటలు

మరణించేనాటికి 300 కోటలు శివాజీ ఆధీనంలో ఉండేవి. కొండలపైన ఉన్నత సాంకేతిక విలువలతో దుర్భేధ్యమయిన కోటలను నిర్మింపచేయడంలో శివాజీ ప్రపంచ ఖ్యాతి పొందాడు. నాసిక్ నుండి మద్రాసు దగ్గర ఉన్న జింగీ వరకు 1200 కిలోమీటర్ల మధ్య ఈ 300 కోటలు నిర్మించబడ్డాయి.

## శంబాజీ ధైర్య శాలీ



తన ధైర్యసాహసాలతో భారత చరిత్రలో తనకంటూ అధ్యాయాన్ని లిఖించుకున్న ఛత్రపతి శివాజీ ఆకస్మిక మృతితో మరాఠా సింహాసనాన్ని ఆయన పెద్ద కుమారుడు శంభాజీ అధిరోహించి.. 9 ఏళ్ల పాటు రాజ్యాన్ని కాపాడుతూ వచ్చారు. ఓ వైపు రాజ్యంలో అస్థిర పరిస్థితులను చక్కదిద్దుతూ.. ఇంకో వైపు మొఘలులతో తన తండ్రి శివాజీలాగే పోరాటం సాగించారు. శంభాజీ జీవితం గురించి ప్రతి ఒక్కరూ తప్పక తెలుసుకోవాలి. శంభాజీగా ప్రసిద్ధి చెందిన శంభాజీరాజే శివాజీరాజే భోంస్లే..1681 నుంచి 1689 వరకు మరాఠా రాజ్యాన్ని పాలించారు. 1657, మే 14న శివాజీ, సాయిబాలకు మొదటి సంతానంగా జన్మించిన శంభాజీ.. రెండేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయారు. ఆయన బాల్యం అంతా శివాజీ తల్లి జిజియాబాయి వద్దే గడిచింది. పిలాజీ షిర్కే కుమార్తె జివుబాయిని శంభాజీ వివాహం చేసుకున్నారు.

### బుర్హాన్ పూర్ పై దాడి..

అనేక సైనిక దాడులకు శంభాజీ నాయకత్వం వహించారు. అందులో ముఖ్యమైంది మొఘల్ పాలనలోని బుర్హాన్‌పూర్‌పై దాడి. నాటి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దక్కన్‌ను జయించాలనే ప్రయత్నానికి శంభాజీ అడుగడుగునా అడ్డు పడ్డారు. మరాఠా రాజ్యాన్ని కాపాడుకోడానికి 1682 నుంచి 1688 వరకు అనేక పోరాటాలు సాగించారు. శంభాజీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలానికే తన హత్యకు కుట్రలు చేస్తోన్న వ్యక్తులను గుర్తించారు. అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ, మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరించి, తన తండ్రి స్థాపించిన హిందూ స్వరాజ్యాన్ని రక్షించారు.

### హిందూ ధర్మం కోసం ప్రాణలర్పించిన శంభాజీ..

కానీ, 1689లో శంభాజీని ఔరంగజేబు బంధించి, రోజుల తరబడి చిత్రహింసలకు గురిచేశారు. అత్యంత దారుణంగా 1689 మార్చి 11న శంభాజీని ఉరితీశారు. అయితే, మరణం కళ్ల ముందు ఉన్నప్పటికీ ఆయన భయపడలేదు. మతం మారితే వదిలేస్తానన్న ఔరంగజేబు ప్రతిపాదనను తిరస్కరించిన ఆయన.. హిందూ ధర్మం కోసం ప్రాణాలు వదలడానికే మొగ్గు చూపారు. శంభాజీ ధైర్యమే మరాఠాల హృదయాల్లో ఆయనకు శాశ్వతమైన స్థానాన్ని సంపాదించి పెట్టింది. శంభాజీ మహారాజ్ ధైర్యం, జ్ఞానం, సవాళ్లను ఎదుర్కొని నిలబడిన విధానం నేటి తరానికి పట్టుదల, దేశభక్తికి అమూల్యమైన పాఠాలను నేర్పుతాయి. అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, ఆయన నిర్భయంగా, దృఢ సంకల్పంతో ఉన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా వెనక్కి తగ్గొద్దని చాటారు.

### యుద్ధ వ్యూహాలు.. వివిధ భాషాల్లో ప్రావీణ్యం

శంభాజీ ఓ పరిశోధకుడు. రాజ్యాన్ని కాపాడుకోవడానికి ఓ వైపు అలుపెరగని పోరాటం చేస్తూనే.. మరో వైపు పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. విద్య, విజ్ఞానానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన యుద్ధ వ్యూహాలు, నాయకత్వం నుంచి చాలా నేర్చుకోవచ్చు. తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి.. ప్రజల కోసం ఆయన చేసిన త్యాగం, వారిపట్ల ఆయన చూపిన విధేయత అనిర్వచనీయం. అన్నింటికీ మించి ఆయన దృఢ సంకల్పం, క్రమశిక్షణ, స్వావలంబన.. నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయి. నిజమైన బలం కేవలం అధికారంలో కాదు, వ్యక్తిత్వం, పట్టుదలలో ఉందని ఆయన జీవితం

# భారత్‌లోకి టెస్లా ఎంట్రీ..!

## ఈ రెండు నగరాల్లోనే షోరూమ్‌లను ఏర్పాటు చేయనున్న ఎలాన్ మస్క్ కంపెనీ




**న్యూఢిల్లీ:** అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, టెస్లా సీఈవో ఎలాన్ మధ్య ఇటీవల సమావేశమైన విషయం తెలిసిందే. ఈ భేటీ తర్వాత కంపెనీ కీలకమైన చర్యలు తీసుకుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రధానితో భేటీ తర్వాతి రోజే టెస్లా భారత్‌లో ఉద్యోగులను నియమించుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు పలు నివేదికలు తెలిపాయి. టెస్లా కంపెనీ భారత్‌లోని పలు నగరాల్లో షోరూమ్‌లను తెరిచేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం. ఓ నివేదిక ప్రకారం భారత్‌లో తొలి రెండు షోరూమ్‌లను దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాలను ఎంపిక చేసినట్లు నివేదిక పేర్కొంది. గతేడాది కాలం నుంచి టెస్లా భారత్‌లో షోరూం కోసం స్థలాలను పరిశీలించింది.

ప్రపంచంలోనే అతిపెద్ద ఆటో మార్కెట్‌లో ప్రవేశించేందుకు తాజాగా ప్రయత్నాలను మరోసారి ముమ్మరం చేసింది. వాస్తవానికి గతంలో దిగుమతి సుంకాల నేపథ్యంలో భారత్‌లో ఎంట్రీ ప్రణాళికలను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. టెస్లా తొలి షోరూమ్‌ను ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఏరోసిటీ ప్రాంతంలో ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు నివేదిక పేర్కొంది. ప్రపంచ కంపెనీల హొటల్స్, రిటైల్ షాప్స్, కార్యాలయాలకు దగ్గరగా ఉన్నందున.. టెస్లా ఏరోసిటీనే ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఇక ముంబయిలో టెస్లా తన షోరూమ్‌ను బంద్రా కుర్లా కాంప్లెక్స్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోనే ఉండనున్నది. ఇక ఢిల్లీ, ముంబయి షోరూమ్స్ దాదాపు 5వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండనున్నాయి. షోరూమ్‌ల ప్రారంభ తేదీలు ఖరారు కాలేదని తెలుస్తున్నది. టెస్లా ప్రారంభంలోనే దిగుమతి చేసుకున్న ఎలక్ట్రిక్ కార్లను మాత్రమే విక్రయిస్తుంది. ఆ తర్వాత స్థానికంగా అసెంబ్లీ పాయింట్ లేదంటే.. ప్లాన్‌ను నెలకొల్పే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తున్నది.

భారత్‌లో ఎంట్రీ ఇస్తున్న సమయంలో టెస్లా కంపెనీ మోడల్-3, మోడల్-ఎస్, మోడల్-వై వంటి ఫ్లాగ్‌షిప్ మోడల్స్‌ను విక్రయించే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా.. టెస్లా ఇటీవల భారత్‌లో ఉద్యోగుల నియామకం కోసం ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ లింక్డ్‌ఇన్‌లో 13 ప్లేసెస్ కోసం కంపెనీ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో కస్టమర్ సర్వీస్, బ్యాక్-ఎండ్ ఆపరేషన్స్, తదితర రోల్స్‌కు సంబంధించి నియామకాలు చేపట్టనున్నది. కస్టమర్ సపోర్ట్ స్పెషలిస్ట్, ఆర్డర్ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, బిజినెస్ ఆపరేషన్స్ అనలిస్ట్, సర్వీస్ మేనేజర్, ఇన్‌సైడ్ సేల్స్ అడ్వైజర్, స్టోర్ మేనేజర్, డెలివరీ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, పార్ట్స్ అడ్వైజర్, సర్వీస్ అడ్వైజర్, కస్టమర్ సపోర్ట్ సూపర్‌వైజర్, సర్వీస్ టెక్నీషియన్ తదితర పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానించింది.

# భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్..

## హురున్ జాబితాలో వరుసగా నాలుగోసారి..!




**ముంబై:** రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా నాలుగో ఏడాది భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. కంపెనీ రూ.17.5లక్షల కోట్లతో బర్గండి ప్రైవేట్, హురున్ ఇండియా-500 జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. టీసీఎస్ కంపెనీ రూ.16.1లక్షల కోట్లతో రెండోస్థానంలో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.14.2లక్షల కోట్లతో మూడోస్థానంలో ఉన్నది. రిలయన్స్ వాల్యుయేషన్ ఏడాదిలో 12శాతం పెరగ్గా.. టీసీఎస్ వాల్యుయేషన్ 30శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 26శాతం పెరిగింది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వాల్యుయేషన్ పరంగా అత్యధికంగా లాభపడింది. సంవత్సరంలో విలువ 297శాతం పెరిగింది. అలాగే, ఐనాక్స్ విండ్, జెప్టో వాల్యుయేషన్ సైతం దాదాపు మూడు రెట్లు పెరిగాయి. భారతీయ ఎయిర్‌టెల్ రెండుస్థానాలు ఎగబాకి.. తొలిసారిగా తొలి ఐదుస్థానంలోకి దూసుకెళ్లింది. కంపెనీ విలువ 75శాతం పెరిగి.. రూ.9.74లక్షల కోట్లకు చేరింది. మరో వైపు ఐపీఓకి సన్నాహాలు చేస్తున్న ఎన్ఎస్ఈ సంస్థ విలువ రూ.4.7లక్షల కోట్లతో అన్‌లిస్టెడ్ కంపెనీల్లో అగ్రస్థానంలో ఉన్నది. సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, జోహో, జెరోధా, మేఘా ఇంజినీరింగ్, పార్లే ప్రొడక్ట్స్, ఇంటాస్ ఫార్మా, డ్రీమ్ 11, రేజర్ పే, అమాల్గమేషన్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2024 బర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 500 కంపెనీల మొత్తం విలువ రూ.324 లక్షల కోట్లు (సుమారు3.8 ట్రిలియన్ డాలర్లు). ఇది భారత్, యూఏఈ, ఇండోనేషియా, స్పెయిన్ ఆర్థిక వ్యవస్థల మొత్తం జీడీపీ కంటే ఎక్కువ. టాప్ 10 కంపెనీల మొత్తం విలువ సౌదీ అరేబియా జీడీపీ కంటే ఎక్కువకావడం గమనార్హం.

# గోల్డ్ ఈటీఎఫ్‌లతో రాబడి వరద..

## అమాంతం పెరిగిన డిమాండ్




**న్యూఢిల్లీ:** భారతదేశంలో బంగారాన్ని ఎక్కువగా ఆభరణాల రూపంలోనే కొనుగోలు చేస్తూ ఉంటారు. భారతీయులు బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా, ద్రవ్యోల్బణ ప్రమాదాలకు వ్యతిరేకంగా ఒక రక్షణగా పరిగణిస్తారు. భారతదేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ నిరంతరం తగ్గుతోంది. ప్రపంచ బంగారు మండలి డేటా ప్రకారం దేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ 2022లో 600 టన్నుల నుంచి 2024లో 563 టన్నులకు పడిపోయింది. భారతదేశంలో బంగారం ధర నిరంతరం పెరుగుతోంది. దీని వలన ఆభరణాల కొనుగోలు ఖరీదైనదిగా మారింది. అంతేకాకుండా ఆభరణాలపై 10-12 శాతం అదనపు తయారీ ఛార్జీలు ఉన్నాయి, వీటిని ఈ ఆభరణాలను అమ్మితే ఈ సొమ్ము తిరిగిరాదు. అలాగే యువ పెట్టుబడిదారులు ఇకపై ఆభరణాలను పెట్టుబడి ఆస్తిగా భావించడం లేదు. ఈ నేపథ్యంలో డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు.

భారతదేశంలో పెట్టుబడిదారులకు గోల్డ్ ఈటీఎఫ్‌లు ప్రముఖ పెట్టుబడి మార్గంగా మారుతున్నాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్ ఇన్ ఇండియా డేటా ప్రకారం గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి నికర ఇన్‌ఫ్లో 2024లో 216 శాతం పెరిగి రూ.9,225 కోట్లకు చేరుకుంది. గోల్డ్ ఈటీఎఫ్‌లను సాధారణ ఈక్విటీల మాదిరిగా స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా కొనుగోలు చేయవచ్చు.

## చాంపియన్స్ ట్రోఫీ టైటిల్

# ఫేవరేట్‌గా భారత్




**న్యూఢిల్లీ:** 2025 ఎ ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి సమయం దగ్గరపడింది. ఐసీసీ ఈవెంట్ బుధవారం నుంచి మొదలుకానున్నది. హైబ్రిడ్ మోడల్‌లో పాకిస్తాన్, దుబాయిలో జరుగనున్నాయి. భారత జట్టు అన్ని మ్యాచులన్నీ దుబాయిలోనే ఆడనున్నది. 50 ఓవర్ల టోర్నీలో భారత్, పాకిస్థాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు బరిలోకి దిగబోతున్నాయి. భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ గ్రూప్-ఏలో ఉన్నాయి. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు గ్రూప్-బీలో ఉన్నాయి.

### టీమిండియా బలం ఇదే..

టీమిండియా ఈ మెగా ఈవెంట్‌లో టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నది. దక్షిణాఫ్రికా, పాకిస్తాన్‌లతో పాటు భారత జట్టు చాంపియన్స్ ట్రోఫీలో టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నది. బ్యాటింగ్, స్పిన్ బౌలింగ్‌లో టీమిండియా బలంగానే ఉంది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా సొంత మైదానంలో ఇంగ్లాండ్ 3-0 తేడాతో ఓడించి.. ప్రత్యర్థులకు టైటిల్ ఫేవరేట్ రేసులో ఉన్నామని సంకేతాలు పంపింది. కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీ చేయగా.. విరాట్ సైతం టచ్‌లోకి వచ్చాడు. యువ బ్యాట్స్‌మన్ శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన లయలో ఉన్నాడు. శ్రేయాస్ అయ్యర్ మిడిలార్డర్‌లో టీమిండియా బలంగానే ఉంది.

### స్పిన్ బలంగానే..

బౌలింగ్‌లో రవీంద్ర జడేజా, కుల్దీప్, అక్షర్, వరుణ్ చక్రవర్తితో భారత స్పిన్ విభాగం బలంగా కనిపిస్తోంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో పాటు, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, భారతదేశం గ్రూప్-ఏలో ఉన్నాయి. భారత్ రెండుసార్లు చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. చివరిసారిగా 2013లో ఇంగ్లాండ్‌తో చాంపియన్స్ ట్రోఫీని గెలించింది. 2002లో శ్రీలంకతో కలిసి సంయుక్తంగా విజేతగా నిలిచింది. గత రెండు సార్లు ఫైనల్స్‌కు చేరిన టీమిండియా భారత జట్టు విజయశాతం 69.2శాతంగా ఉన్నది. ఇప్పటి వరకు 29 మ్యాచులు ఆడి.. 19 మ్యాచులు గెలిచింది.

### బలహీనంగా ఫాస్ట్ బౌలింగ్..

ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం ఖచ్చితంగా టీమిండియాకు పెద్ద లోటుగా మారింది. ఇటీవల కాలంలో మూడు ఫార్మాట్లలో టీమిండియాకు బుమ్రాకు మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు. బుమ్రా గైర్హాజరీలో మహమ్మద్ షమీ జట్టులో సీనియర్ ఫాస్ట్ బౌలర్ టీమిండియా బౌలింగ్ భారాన్ని మోయనున్నాడు. గాయం కారణంగా చాలారోజుల పాటు టీమిండియాకు దూరమైన విషయం తెలిసిందే. ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు ఎంపికయ్యాడు. ఇక వరుణ్ చక్రవర్తి భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. మిస్టరీ స్పిన్నర్ ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతమైన రాణించాడు. దాంతో భారత జట్టు వన్డేలో చోటు సంపాదించాడు. గత సంవత్సరం ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్ మినహాయించి.. ఇటీవల సంవత్సరాల్లో భారత ఐసీసీ టోర్నీ ఫైనల్స్‌లో తడబడింది. ఈ సారి ఫైనల్‌కు అర్హత సాధిస్తే మాత్రం చరిత్రకు భిన్నంగా టైటిల్‌ను సాధించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## చాంపియన్స్ ట్రోఫీలో అరుదైన ఘనత సాధించేందుకు

# రెడీ అయిన విరాట్ కోహ్లీ..!




**న్యూఢిల్లీ:** భారత జట్టు స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ అరుదైన ఘనత సాధించేందుకు రెడీ అయ్యాడు. చాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచే అవకాశం ఉన్నది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్నది. టీమిండియా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో ఆడనున్నది. ఐసీసీ టోర్నీల్లో మంచి రికార్డు ఉన్న కోహ్లీ నుంచి భారత జట్టు ఈ సారి సైతం మంచి ఇన్నింగ్స్‌ను ఆశిస్తున్నది. అయితే, ఇటీవల ఫామ్ లేమితో ఇబ్బందులుపడుతుండగా.. ఇంగ్లాండ్‌తో జరిగిన చివరి వన్డేలో అర్ధ సెంచరీ చేయడం భారత్‌కు ఊరటనిస్తున్నది. చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుండగా.. టీమిండియా మ్యాచులన్నీ దుబాయిలో జరుగనున్నాయి. డిఫెండింగ్ చాంపియన్స్ పాకిస్థాన్, భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ గ్రూప్-ఏలో ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ గ్రూప్-బీలో ఉన్నాయి. చాంపియన్స్ ట్రోఫీకి 2009 నుంచి 2017 వరకు ప్రతి నాలుగు సంవత్సరాలకోసారి జరిగింది. కానీ, తర్వాత కొవిడ్ మహమ్మారి తర్వాత వాయిదాపడింది. ఈ టోర్నీ 1998లో ప్రారంభమైంది. ప్రతి రెండు సంవత్సరాలకోసారి నిర్వహించింది.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన రికార్డు వెస్టిండీస్ దిగ్గజ బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్ పేరిట ఉన్నది. ఈ టోర్నీలో 17 మ్యాచుల్లో 52.73 సగటుతో 88.77 స్ట్రయిక్ రేట్‌తో 791 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉంది. గేల్ రికార్డును కోహ్లీ బద్దలు కొట్టే అవకాశం ఉంది. విరాట్ చాంపియన్స్ ట్రోఫీలో 13 మ్యాచుల్లో 88.16 సగటు, 92.32 స్ట్రయిక్ రేట్‌తో 529 పరుగులు చేశాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలున్నాయి. ఈ టోర్నమెంట్‌లో కోహ్లీ అత్యధిక వ్యక్తిగత స్కోరు 96 నాటౌట్. 2017లో బంగ్లాదేశ్‌పై ఈ స్కోర్‌ను చేయగలిగాడు. పాకిస్థాన్‌పై 81 నాటౌట్, దక్షిణాఫ్రికాపై 76 నాటౌట్‌గా నిలిచాడు. గేల్ రికార్డుకు కోహ్లీ ఇంకా 263 పరుగుల దూరంలో ఉన్నాడు. ఈ పరుగులు చేస్తే.. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలుస్తాడు.

# శుభమన్ గిల్ నెంబర్ వన్ బ్యాటర్..

## వన్డేల్లో టాప్ బౌలర్‌గా తీక్షణ




**న్యూఢిల్లీ:** ఐసీసీ మెన్స్ ప్లేయర్ ర్యాంకింగ్స్ రిలీజ్ చేశారు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇండియన్ స్టార్.. ఆ లిస్టులో టాప్ నిలిచాడు. రైట్ హ్యాండ్ బ్యాటర్ శుభమన్ గిల్ వన్డేల్లో నెంబర్ వన్ బ్యాటర్ ర్యాంక్ సాధించాడు. పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌ను వెనక్కి నెట్టి గిల్ ఆ ప్లేస్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక వన్డేల్లో టాప్ బౌలర్‌గా శ్రీలంక స్పిన్నర్ మహేశ్ తీక్షణ నిలిచాడు. ఆఫ్ఘన్ బౌలర్ రషీద్ ఖాన్‌ను అతను వెనక్కినెట్టేశాడు. చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కావడానికి ముందు.. ఐసీసీ తాజా వన్డే ర్యాంక్ లిస్టును రిలీజ్ చేసింది.

వన్డే క్రికెట్లో శుభమన్ గిల్ నెంబర్ వన్ ర్యాంక్‌లో నిలవడం ఇది రెండోసారి. 2023 ఐసీసీ వరల్డ్‌కప్ సమయంలోనూ.. బాబర్‌ను దాటేసి గిల్ ఆ ర్యాంక్‌ను పొందాడు. గిల్ ప్రస్తుతం టాప్ ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ కొట్టాడు. ఇండియన్ బ్యాటర్ రోహిత్ శర్మ మూడవ స్థానంలో ఉన్నాడు. అయిదో స్థానికి కివీస్ ప్లేయర్ డారెల్ మిచెల్ చేరుకున్నాడు.టాప్ టెన్ ర్యాంకులో లంక బ్యాటర్ అసలంక కూడా చేరుకున్నాడు.

బౌలర్ ర్యాంకింగ్స్‌లో లంక స్పిన్నర్ తీక్షణ దూసుకెళ్తున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన సిరీస్‌లోనూ అతను రాణించాడు. అయితే చాంపియన్స్ ట్రోఫీలో ఆ జట్టు పాల్గొనడం లేదు. కానీ ఇటీవల ఫామ్‌తో అతను అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రెండో స్థానంలో ఆఫ్ఘన్ స్పిన్నర్ రిజ్వాన్ నిలిచాడు. నాలుగో స్థానంలో కుల్దీప్ యాదవ్, ఆరో స్థానంలో కేశవ్ మహారాజ్, ఏడో స్థానంలో మిచెల్ సాంట్నర్ ఉన్నారు.

ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్ మహమ్మద్ నబీ .. వన్డే ఆల్‌రౌండర్ ర్యాంకుల్లో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. టాప్ టెన్‌లోకి సాంట్నర్ వచ్చేశాడు.

# తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్ ఘోర ఓటమి..

## సెమీస్ ఆశలు క్లిష్టం!




**కరాచీ:** డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో తొలి మ్యాచ్‌లోనే షాక్ తగిలింది. సొంతగడ్డపై టైటిల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగిన ఆ జట్టుకు.. తొలి మ్యాచ్‌లోనే భంగపాటు ఎదురైంది. న్యూజిలాండ్ చేతిలో 60 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ప్రతి మ్యాచ్ కూడా నాకౌట్ లాంటి ఛాంపియన్స్ ట్రోఫీలో తొలి మ్యాచ్‌లోనే ఓడిపోయి.. సెమీ ఫైనల్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది పాక్. టామ్ లాథమ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

టాస్ గెలిచిన పాకిస్థాన్ బౌలింగ్ ఎంచుకోవడంతో.. న్యూజిలాండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 320 పరుగుల భారీ స్కోరు చేసింది. కివీస్ బ్యాటర్లలో విల్ యంగ్, టామ్ లేథమ్‌లు సెంచరీలతో అదరగొట్టారు. వారికి గ్లెన్ ఫిలిప్స్ కూడా తోడయ్యాడు. అతడు 39 బంతుల్లోనే 61 పరుగులు చేయడంతో.. జట్టు భారీ స్కోరు చేయగలిగింది.

అయితే, ఇటీవల ట్రై సిరీస్‌లో ఇదే స్టేడియంలో దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో 350కి పైగా పరుగులు ఛేజ్ చేసిన పాకిస్థాన్.. ఈ మ్యాచ్‌లోనూ అదే రిపీట్ చేస్తుందని పాక్ ఫ్యాన్స్ భావించారు. సొంతగడ్డపై ముఖ్యంగా బ్యాటింగ్‌కు అనుకూలించే.. కరాచీ స్టేడియంలో మ్యాచ్ జరుగుతుండటంతో పాక్ అభిమానులు విజయంపై ధీమాగానే ఉన్నారు. కానీ, వారి ఆశలు అడియాశలు అయ్యేందుకు ఎంతో సమయం పట్టలేదు. చివర్లో కుష్‌దీ షా కాసేపు ఆశలు రేకెత్తించినా, అతడు కూడా ఔట్ కావడంతో ఓటమి ఖరారైంది.

ఓపెనర్‌గా బరిలోకి దిగే ఫకర్ జమాన్.. ఫీల్డింగ్ చేస్తూ గాయపడటంతో, బాబర్ ఆజమ్‌తో కలిసి సౌద్ షకీల్.. ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అయితే వీరిద్దరూ టెస్టు మ్యాచ్ తరహాలో బ్యాటింగ్ చేశారు. దీంతో సాధించాల్సిన రన్‌రేట్ క్రమంగా పెరుగుతూ పోయింది. 19 బంతుల్లో 6 రన్స్ చేసిన తర్వాత షకీల్ ఔట్ అయ్యాడు. మహమ్మద్ రిజ్వాన్ (14 బంతుల్లో 3 రన్స్), ఫకర్ జమాన్ (41 బంతుల్లో 24 రన్స్) కూడా వేగంగా ఆడలేకపోయారు. బాబర్ ఆజమ్ క్రీజులో నిలబడ్డా.. 70 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేశాడు. 90 బంతుల్లో 64 రన్స్ మాత్రమే చేశాడు. దీంతో రన్ రేట్ 10కి చేరువైంది.

ఆ తర్వాత సల్మాన్ అఘా (28 బంతుల్లో 42 రన్స్), కుష్‌దీ షా (49 బంతుల్లో 69 రన్స్) కాసేపు బ్యాటు ఝుళిపించారు. అయితే వీరు ఓటమి అంతరాన్ని తగ్గించారే తప్ప మ్యాచ్‌ను గెలిపించలేకపోయారు. చివరకు పాకిస్థాన్ 47.2 ఓవర్లలో 260 పరుగులకు ఆలౌట్ అయింది. 60 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. భారత జట్టు రేపు దుబాయ్ వేదికగా తన తొలి మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడనుంది.



# లుక్కు మార్చేసిన భాగ్యం..

**టాకీస్:** తమిళ్‌లో పలు సినిమాలు చేసిన ఐశ్వర్య అక్కడ కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక తెలుగులో ఈ ముద్దుగుమ్మ చెప్పుకోదగ్గ సినిమాలు చేసింది. ఇక తెలుగులో ఈ అమ్మడు మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్, డ్రైవర్ జమున సినిమాలు చేసింది. కౌసల్య కృష్ణమూర్తి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది అందాల చందమామ ఐశ్వర్య రాజేష్. తొలి సినిమాతోనే నటన పరంగా మంచి మార్కులు కొట్టేసింది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తుంది ఈ చిన్నది. తమిళ్‌లో పలు సినిమాలు చేసిన ఐశ్వర్య అక్కడ కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక తెలుగులో ఈ ముద్దుగుమ్మ చెప్పుకోదగ్గ సినిమాలు చేసింది. ఇక తెలుగులో ఈ అమ్మడు మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్, డ్రైవర్ జమున సినిమాలు చేసింది. ఇక తెలుగులో రీసెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ఐశ్వర్య రాజేష్ పేరు మారుమ్రోగింది. ఇప్పుడు ఈ చిన్నదానికి క్రేజీ ఆఫర్స్ వస్తున్నాయి. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో వెంకటేష్ భార్యగా అద్భుతంగా నటించి మెప్పించింది ఐశ్వర్య. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. స్టైలిష్ లుక్ లో ఐశ్వర్య ఫోటోలు షేర్ చేసింది ఐశ్వర్య రాజేష్. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. భాగ్యం లుక్ మార్చేసింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ

టాకీస్: చైల్డ్ ఆర్టిస్ట్‌గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్ లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో ఫుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడిస్ తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోందీ బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్‌తో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫోటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.



# రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్న మణిశర్మ

**టాకీస్:** ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌ను అభిమానుల దానంతోనే ఈ బృహుత్ కార్యాన్ని నిర్వహిస్తున్నానని చిరంజీవి చెబుతుంటారు. విశేషం ఏమంటే... సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి. ఈ సందర్భంగా మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవిగారి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది



సంతోషంగా ఉంది. ఇది నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి" అన్నారు.

# హీరోయిన్స్‌ను బీట్ చేసే అందం ఈ ముద్దుగుమ్మ సొంతం..

టాకీస్: తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అటు వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫాంలోనూ పలు వెబ్ సిరీస్ చేస్తూ రాణిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది. తాజాగా ధన్యబాలకృష్ణ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ధన్య బాలకృష్ణ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహాయ నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. పేరుకు సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది నటి ధన్య బాలకృష్ణ. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సాఫ్ట్‌వేర్ సుధీర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందీ ముందుగుమ్మ. నటన, అందంతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. వరుస అవకాశాలను సొంతం చేసుకుంటూ దూసుకెళుతోంది. తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది.



**టాకీస్:** రాత్రికి రాత్రే వైరల్‌గా మారింది మోనాలిసా. తన తేనె కళ్లు, అందం, చిరునవ్వుతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. దీంతో తన పూసల బిజినెస్ వదిలేసి తన గ్రామంకి వెళ్లిపోయింది. ఇదిలావుంటే మోనాలిసా పరిస్థితి తెలుసుకున్న బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆమె చిత్రాలు చూసి హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని తెలిపాడు. ఇప్పటికే మణిపూర్ నేపథ్యంలో రాబోతున్న ఒక మూవీకి సంతకం కూడా చేసింది మోనాలిసా. ఈ సినిమా కోసమే ప్రస్తుతం యాక్టింగ్ పై ట్రెయినింగ్ కూడా తీసుకుంటుంది మోనాలిసా. మరోవైపు మోనాలిసాకి సంబంధించిన అన్ని పనులను దగ్గరుండి చూసుకుంటున్నాడు దర్శకుడు సనోజ్ మిశ్రా. అయితే సనోజ్ మిశ్రా .. మోనాలిసాతో క్లోజ్‌గా ఉండటంపై బాలీవుడ్ నిర్మాత జితేంద్ర నారాయణ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సనోజ్ మిశ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సనోజ్ మోనాలిసాను పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారని, ఆమెను ట్రాప్ చేస్తున్నారని, తప్పుదారి పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. తాజాగా ఈ

# మోనాలిసా విషయంలో ఆ ఇద్దరి మధ్య గొడవ

చిత్ర నిర్మాణంలో అడ్డంకులు తప్పవా..?



వ్యాఖ్యలపై సనోజ్ మిశ్రా స్పందించారు. మోనాలిసా నా కూతురు లాంటిదని తెలిపాడు. ఆమె నా కూతురు వయసు ఉంటుంది. నేను ఆమెను వేధించట్లేదు. ఆమె ఇష్టపూర్వకంగానే సినిమాలో నటిస్తుంది. మోనాలిసా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆమెను నేనే యాక్టింగ్ నేర్పిస్తున్నాను. ఇది తప్పుదోవ పట్టించడం కాదు. తనకి యాక్టింగ్ వచ్చింది అన్నప్పుడు సినిమా స్టార్ట్ చేస్తానని తెలిపాడు. మరో వైపు జితేంద్ర నారాయణ్‌పై కూడా విమర్శలు కూడా గుప్పించాడు. తన అబద్ధాలతో మొత్తం దేశాన్నే ట్రాప్ లోకి లాగుతున్నాడని మండిపడ్డారు. ఇక వీరిద్దరి గొడవతో ప్రాజెక్ట్ ఆగిపోతుందేమోనని భయపడుతుంది మోనాలిసా.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.